## స్వామివారి కల్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



కల్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్, మే 7: మండలంలోని ఆకులలింగాపూర్‌లో బుధవారం నిర్వహించిన శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సతీశ్, మాజీ ఎంపీటీసీ కృష్ణ, మాజీ కోఆప్షన్ సభ్యుడు నవాబ్, నిర్వాహకులు భాస్కర్, సంగయ్య, నర్సప్ప పాల్గొన్నారు.

## పెండ్లిలో మాజీ ఎమ్మెల్యే పుట్టిన రోజు సంబురాలు



నారాయణఖేడ్: కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, మే 7: అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అనునిత్యం ప్రజల మధ్య ఉండే నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిపై ఎనలేని అభిమానం చాటుకున్నారు గిరిజనులు. పెండ్లిలో మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు సంబురాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. బుధవారం డీఎన్‌టీ తండాలో కర్ర జమినిబాయి, పూల్‌సింగ్ దంపతుల కూతురు పెండ్లికి వెళ్లిన భూపాల్‌రెడ్డిని బ్యాండ్ మేళాల మధ్య ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించి, పెండ్లి వేదికపైనే మాజీ ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి తండా మొత్తం కదిలిరావడం విశేషం. అనంతరం మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై ఇంతటి అభిమానం చూపుతున్న ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. చివరి శ్వాస వరకు ప్రజల సేవ కోసమే తన జీవితాన్ని అంకితం చేస్తానని ఉద్వేగభరితంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో రవీందర్‌నాయక్, రవీనాయక్, నర్సింహారెడ్డి, అంజాగౌడ్, మల్‌గొండ, మశ్చేందర్, దస్తగిరి, లక్ష్మణ్ ఉన్నారు.

**సిర్గాపూర్‌లో...**

సిర్గాపూర్, మే 7: సిర్గాపూర్‌లోని ప్రధాన కూడలి వద్ద నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను బీఆర్‌ఎస్ నాయకులు నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు యాదవరావు పాటిల్ కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్, గ్రామ యూత్ అధ్యక్షుడు నర్సాగౌడ్, నసీం, జబ్బార్, నారాయణ, రేమాన్, లాలన్న, భూమయ్య, సంతోశ్, కరీం ఉన్నారు.



సిర్గాపూర్: కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## వాసవీ మాతకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను శాలువాతో సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సదాశివపేట, మే 7: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వాసవీ మాత ఆర్యవైశ్యులకే కాకుం డా అందరికీ ఆరాధ్య దేవత అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. వాసవీ కన్యాకపరమేశ్వరి జయంతి సందర్భంగా ఆలయాన్ని శోభాయమానంగా అలంకరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు శివరాజ్‌పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కేతకీలో ఎస్పీ పూజలు



ఎస్పీకి స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్, ఈవో

ఝరాసంగం, మే 7: దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర ఆలయన్ని బుధవారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఎస్పీకి అర్చకులు ఆలయ రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలోని అమృత గుండంలో పాదచారణ చేసి జలలింగానికి పూజలు చేశారు. అనంతరం గర్భగుడిలోని పార్వతి సమేత సంగమేశ్వర స్వామిని దర్శించుకొని అభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వాణాధికారి శివరుద్రప్ప, ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ పటేల్ ఎస్పీని పూలమాల, శాలువాతో సన్మానించి స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, రూరల్ సీఐ జక్కుల హనుమంత్, ఝరాసంగం ఎస్‌ఐ నరేశ్, ఆలయ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## అధికలోడు వాహనాలపై కేసులు నమోదు చేస్తాం



మాట్లాడుతున్న డీఎస్పీ రవీందర్‌రెడ్డి

పటాన్‌చెరు రూరల్, మే 7: అధిక లోడు వాహనాలపై కేసులు నమోదు చేస్తామని పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పటాన్‌చెరు మండలం లక్డారంలో పోలీసు, రవాణ శాఖ ఆధ్వర్యంలో టిప్పర్ల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అధిక లోడు వాహనాలు కనిపిస్తే, ఎంవీఐ శాఖతో కలిసి కేసులు పెడతామన్నారు. అధిక లోడు వాహనాలు, అతివేగంగా నడపడం ప్రమాదాలకు కారణం అన్నారు. డ్రైవర్లు సెల్‌ఫోన్ వాడుతూ, మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో టిప్పర్ల ద్వారా జరిగినవే ఎక్కువగా ఉన్నాయన్నారు. రోడ్డు ప్రమాదం జరిగితే డ్రైవర్ల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారన్నారు. జాతీయ స్థాయిలో మీపై ఉన్న కేసు తెలుస్తుందని, చిన్న ప్రమాదం జరిగినా అందరికీ వివరాలు వెళ్తాయన్నారు. కార్యక్రమంలో సీఐ వినాయక్‌రెడ్డి, ఎంవీఐ విజయ రావు, ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి, మహేశ్ ఉన్నారు.

## బసవదళ్ అధ్యక్షుడిగా శంకరప్పపాటిల్



శంకరప్పపాటిల్‌ను సన్మానిస్తున్న నాయకులు

జహీరాబాద్, మే 7: తెలంగాణ రాష్ట్రీయ బసవదళ్ అధ్యక్షుడిగా శంకరప్పపాటిల్ ఎన్నికయ్యారు. మూడేండ్లు అధ్యక్షుడిగా కొనసాగుతూ ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ బసవతత్వం అభివృద్ధికి కృషి చేసినందుకు మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. బసవ ధర్మ పీఠాధిపతి డా.గంగామాతాజీ ఆదేశాల మేరకు రాష్ట్ర కమిటీ సభ్యులు బుధవారం శంకరప్ప పాటిల్‌ను రాష్ట్రీయ బసవదళ్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో సహకరించిన ప్రతిఒక్కరీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పట్టణ బసవదళ్ నాయకులు ఆయన్ను సన్మానించారు.

## స్కూల్ స్లాబ్ కూలి ఐదుగురికి గాయాలు



కూలిన నిర్మాణంలో ఉన్న స్లాబ్

పటాన్‌చెరు రూరల్, మే 7: నిర్మాణంలో ఉన్న ప్రైవేటు స్కూల్ భవనం స్లాబ్ కూలి ఐదుగురు కార్మికులకు గాయాలైన ఘటన బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాటిలో బుధవారం చోటుచేసుకుంది. బీడీఎల్ సీఐ స్వామిగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో నిర్మాణంలో ఉన్న స్కూల్ బిల్డింగ్ రెండో అంతస్తు కూలింది. ఈ దుర్ఘటనలో నిర్మాణ పనుల్లో ఉన్న కార్మికులు ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని పటాన్‌చెరులోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. గాయపడిన సూర్యనారాయణ (37), పాపారావు(32), కృష్ణ (34), రామారావు(45), ఈశ్వర్‌రావు (35) చికిత్స పొందుతున్నారు. స్కూల్ బిల్డింగ్ స్లాబ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే కూలిందని బాధితులు తెలిపారు.

# నిండిపోయిన డంప్‌యార్డు

- రిసైక్లింగ్ చేసే వ్యవస్థ లేకపోవడంతో చెత్తను తగలబెడుతున్న మున్సిపాలిటీ
- ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ఘాటు వాసన
- తగలబెట్టవద్దని నిషేధం ఉన్నా పట్టించుకోని మున్సిపాలిటీలు

**ఇస్నాపూర్‌లో లోపల జాగా లేక గేటు ఎదుటే వేస్తున్న చెత్త**



ఇస్నాపూర్ మున్సిపాలిటీ డంప్ యార్డులోకి వెళ్లకుండా చెత్త డంపింగ్



ఇస్నాపూర్ మున్సిపాలిటీ డంప్‌యార్డులో చెత్తను తగులబెట్టిన దృశ్యం

పటాన్‌చెరు రూరల్, మే 7: ఇస్నాపూర్ డంప్ యార్డులో చెత్త తప్ప, డంప్ యార్డు కనిపించడం లేదు. అంతలా చెత్త పేరుకుపోయింది. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో డంప్‌యార్డు నిండిపోవడంతో చెత్తను సేకరించి తెస్తున్న ట్రాలీలు, ట్రాక్టర్ల డ్రైవర్లు చెత్తను గేటు ఎదుటే పారవేస్తున్నారు. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ మున్సిపాలిటీ అయిన తర్వాత చెత్త సేకరణలో విఫలమవుతుంది. ఇస్నాపూర్‌తో పాటు పలు కాలనీల్లో సేకరించిన చెత్తను నేరుగా నందిగామ వైపు వెళ్లే రహదారి పక్కన ఏర్పాటు చేసిన డంప్‌యార్డులో పారవేస్తున్నారు. పంచాయతీలుగా ఉన్నప్పుడు పల్లె ప్రకృతివనాలు, డంప్‌యార్డులు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అప్పుడు డంప్ యార్డుల్లో సేకరించిన తడిపొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువులు తయారు చేసేవారు. ఇస్నాపూర్‌ను మున్సిపాలిటీగా మార్చడంతో సమస్యలు పెరిగిపోతున్నాయి. తడిపొడి చెత్తను సేకరిస్తున్నా ఎక్కడ పారవేయాలో తెలియక డ్రైవర్లు, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది చెత్తను గేటు ఎదుటే పారవేస్తున్నారు. ఇప్పుడు పరిస్థితి తీవ్రంగా మారి డంప్ యార్డులోకి వాహనాలు కాదు కదా, మనుషులే వెళ్లలేని దుస్థితి ఏర్పడింది. మున్సిపల్ సిబ్బంది చెత్తను తగులబెట్టడంతో పొగలు సమీప ఇందిరమ్మ కాలనీకి, ఐడీఏ వైపుగా, రోడ్డుపైకి వ్యాపిస్తున్నారు. ప్రజలు ఆక్సీజన్ తక్కువై ఈ ఘాటైన పొగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. చెత్తను రిసైక్లింగ్ చేసే ప్రతిపాదనలు, బడ్జెట్ ఏది మున్సిపాలిటీ వద్ద లేకపోవడంతో సిబ్బంది నేరుగా చెత్తను తగులబెడుతున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, నాప్‌కిన్స్, టైర్లు, మెడికల్ షాపుల గోలీలు, దవాఖానల వ్యర్థాలను కాల్చేస్తున్నారు. వీటితో వస్తున్న పొగలు, కంపువాసన ప్రజలకు ప్రాణసంకటంగా మారి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. చెత్త తగులబెట్టొద్దని నిషేధం ఉన్నా మున్సిపాలిటీలు పట్టించుకోవడం లేదు.

## డంపింగ్ యార్డును విరమించుకోండి



రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న జేఏసీ నాయకులు, మహిళలు

గుమ్మడిదల, మే 7: డంపింగ్ యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)ను విరమించుకోండి సారూ.. అంటూ రైతు జేఏసీ నాయకులు రాష్ట్ర సర్కారును వేడుకుంటున్నారు. 92 రోజులుగా పనులు మానేసి డంపింగ్ యార్డు రద్దు చేయాలని రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని ఆందోళనకారులు వాపోయారు. ప్రజాపాలన ప్రభుత్వమని చెప్పుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు తమ గ్రామాల ప్రజల బాధలపై స్పందించాలన్నారు. బుధవారం మండలంలోని నల్లవల్లి, ప్యారానగర్ గ్రామాల్లో ప్యారానగర్ డంపింగ్ యార్డు ఏర్పాటును వెంటనే విరమించుకోవాలని రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఇక్కడి గ్రామాల ప్రజలు పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారని, వ్యవసాయానికి పనికిరాకుండా ఇక్కడి భూములను మార్చొద్దని వేడుకుంటున్నారు. భూగర్భజలాలు, పర్యావరణాన్ని కలుషితం చేయవద్దని రాష్ట్ర సర్కారును, జిల్లా యంత్రాంగాన్ని వేడుకుంటున్నారు.

## సీఎం వ్యాఖ్యలు అసమర్థ పాలనకు పరాకాష్ట

జిన్నారం, మే 7: సీఎం చేసిన వ్యాఖ్యలు అసమర్థ పాలనకు పరాకాష్ట అని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ రాష్ట్ర యువత నాయకుడు వెంకటేశం గౌడ్ అన్నారు. బుధవారం ఆయన జిన్నారంలో మాట్లాడుతూ.. పరిపాలన చేతకాకనే సీఎం రేవంత్ రెడ్డి పనికిరాని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ పరువుప్రతిష్టలను దేశ ప్రజల ఎదుట అభాసుపాలు చేసే విధంగా సీఎం వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. పదేండ్లలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాన్ని రేవంత్‌రెడ్డి అధోగతికి తీసుకెళ్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు మోసపూరిత హామీలతో గద్దెనెక్కి నేడు చేతకాని మాటలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

## లోక్ అదాలత్‌పై ప్రచారం చేయాలి

జహీరాబాద్, మే 7: జాతీయ లోక్ అదాలత్‌పై విస్తృత ప్రచారం చేయాలని జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్‌పర్సన్, మున్సిఫ్ కోర్టు సీనియర్ సివిల్‌జడ్జి కవితాదేవి సూచించారు. బుధవారం జహీరాబాద్‌లోని కోర్టులో ప్యానల్ న్యాయవాదులు, పీఎల్‌ఏలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ జూన్ 14న నిర్వహించే లోక్ అదాలత్‌లో రాజీగల నేరాలు, గృహహింస, వరకట్నం తదితర కేసుల్లో బాధితులు, కక్షిదారులు రాజీ కుదుర్చుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించుకోవడం వల్ల న్యాయ వ్యవస్థపై భారం తగ్గుతుందని, న్యాయం వేగంగా లభిస్తుందన్నారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట శాస్త్రవేత్తలు



రైతు ముంగిట కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, శాస్త్రవేత్తలు, విద్యార్థులు

కంది, మే 7: మండలంలోని మామిడిపల్లి పరిధిలోని వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం రైతు ముంగిట శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ మెంబర్ రాములునాయక్ పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుసంధానంగా రాష్ట్రంలో మొదటిసారి రైతుల చెంతకు శాస్త్రవేత్తలను పంపించి సాగువిధానంపై అవగాహన కల్పిస్తుందన్నారు. జోగిపేట (సంగుపేట్) వ్యవసాయ పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్ స్పందన మాట్లాడుతూ యూరియా వాడకం తగ్గించి సాగు ఖర్చును కూడా తగ్గించుకునే విధానం, అధిక రసాయనాలు వాడకంతో నేలతల్లి ఆరోగ్యం ఎలా కోల్పోతుందో వివరించారు. పంట మార్పిడితో రైతులకు చేకూరే ఉపయోగాలను తెలియజేశారు. ఏడీఏ లక్ష్మి మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని రైతు వేదికల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించామని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కిషన్, సత్యనారాయణ, వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్, ఇన్‌చార్జి వ్యవసాయ విస్తీరణ అధికారి బీనా, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి



న్యాల్‌కల్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ రాజశేఖర్

జహీరాబాద్, మే 7: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని న్యాల్‌కల్ మండలం హద్నూర్ ఎస్‌ఐ రాజశేఖర్ అన్నారు. బుధవారం న్యాల్‌కల్‌లోని బీదర్ చౌరస్తాలో ప్రజలు, యువకులు, ఆటోడ్రైవర్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్ల మాయమాటలు విని ఉచ్చులో పడొద్దన్నారు. బ్యాంకు ఖాతా, ఏటీఎం పిన్ నంబర్లు, ఓటీపీ వివరాలను ఎవరికీ చెప్పవద్దన్నారు. బ్యాంకు లోన్లు ఇస్తామని ఫోన్‌లో చెబితే నమ్మి మోసపోవద్దని సూచించారు. ఐపీఎల్ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్ జోలికి యువత అసలు వెళ్లవద్దన్నారు. ఫోన్‌లో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శ్యామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## టోర్నమెంట్ నిర్వాహకులకు టీషర్ట్స్ పంపిణీ



టీషర్ట్స్ పంపిణీ చేస్తున్న రత్నం స్వేరో

మునిపల్లి, మే 7: మండలంలోని పెద్దగోపులారంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహక మేనేజ్‌మెంట్ సభ్యులకు రత్నం స్వేరో ఉచితంగా టీషర్ట్స్ పంపిణీ చేశారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నిర్వహిస్తున్న కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు విశేష స్పందన లభిస్తుందన్నారు. మేనేజ్‌మెంట్ సభ్యులకు టీషర్ట్స్ అందించిన రత్నం స్వేరోకు నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రాజు, ఆంజనేయులు, రవి, రాజు, ప్రసాద్, నవరాజ్, మనోజ్, డేవిడ్, సాయి, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి



భూభారతి సదస్సును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మాధురి, ప్రత్యేకాధికారి

కొండాపూర్, మే 7: భూ సమస్యల పరిష్కారికి భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం అమలులోని తీసుకువచ్చిందని అదనపు కలెక్టర్ మాధురి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చర్ల గోపులారం, హరిదాస్‌పూర్‌లో నిర్వహించిన భూభారతి కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా మండల తహసీల్దార్ అందుబాటులో ఉంటారన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంపై రైతులకు ఇటీవల అవగాహన కల్పించామన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లోని రెవెన్యూ విభాగంలో స్థానికంగా సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. అనంతరం కొండాపూర్ సొసైటీ కేంద్రంలోని ధాన్యం కొనుగోల కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భూభారతి ప్రత్యేకాధికారి దేవుజా, తహసీల్దార్ అశోక్, ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్, ఆర్‌ఐ రాజు, సొసైటీ కార్యదర్శి సీరాజ్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మహా చండీయాగం



చండీయాగం నిర్వహిస్తున్న అవినాశ్‌రెడ్డి కుటుంబ సభ్యులు, పక్కన మాజీ కార్పొరేటర్ అంజయ్య

రామచంద్రాపురం, మే 7: భారతీనగర్ డివిజన్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి జన్మదినం సందర్భంగా బుధవారం ఆలయ ప్రాంగణంలో మహా చండీయాగాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన యాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య యాగం జరిగింది. అంతకు ముందు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నసామారాధన నిర్వహించారు.

## ఫార్మర్ ఐడీని సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఏవో లావణ్య

జహీరాబాద్, మే 7: ఫార్మర్ ఐడీ నమోదును రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ మండల వ్యవసాయాధికారి లావణ్య సూచించారు. బుధవారం మండలంలోని శేఖాపూర్‌లో ఏర్పాటు చేసిన ఫార్మర్ ఐడీ నమోదుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతుకూ 11 నంబర్లతో విశిష్ట సంఖ్య(యూనిక్ కోడ్) ఫార్మర్ ఐడీని అందజేయనున్నామన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో ఏ రకమైన చట్టబద్ధత యాజమాన్య హక్కును కల్పించబోదని, ఇది కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని రైతులకు ఫార్మర్ ఐడీని కేటాయిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ ఫార్మర్ ఐడీ అనుసంధానం చేయనున్నారు. పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈనెల 31లోగా ప్రతి రైతు ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ తప్పని సరిగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కొలతల ప్రకారం పనిచేసి అధిక వేతనం పొందాలి



కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో

ఝరాసంగం, మే 7: ఉపాధిహామీ అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేసి ఎక్కువ కూలి డబ్బులు పొందాలని ఎంపీడీవో సుధాకర్ కూలీలకు సూచించారు. బుధవారం మండలపరిధిలోని ఈదులపల్లి శివారులో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఏపీవో రాజ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోజురోజుకూ పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని ఉదయాన్నే పనులకు వచ్చి త్వరితగతిన పనులు ముగించుకోవాలన్నారు. పనులు జరుగుతున్న ప్రదేశంలో కనీస వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మస్టర్లను తనిఖీ చేశారు.

## హడలెత్తిస్తున్న వాయు కాలుష్యం



బొల్లారం పారిశ్రామికవాడలోని ఓ పరిశ్రమ నుంచి విడుదలవుతున్న పొగలు

జిన్నారం, మే 7: బొల్లారం పారిశ్రామిక వాడలోని పలు రసాయన పరిశ్రమల నుంచి యథేచ్ఛగా వెలువడుతున్న వాయు కాలుష్యం నానాటికి పెరిగిపోతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం పారిశ్రామిక వాడతోపాటు మల్లన్నబస్తీలో పలు పరిశ్రమలు విచ్చలవిడిగా ఉదయం పూట వాతావరణంలోకి పెద్దఎత్తున రసాయన విష వాయువులను విడుదల చేయడంతో దట్టమైన నల్లని పొగలు వ్యాపించి ఊపిరి తీసుకోకుండా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయన్నారు. ఘాటైన వాసనలు పీల్చడం ద్వారా శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు, దీర్ఘకాలిక వ్యాధులతో వృద్ధులు, పిల్లలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని ఆందోళన చెందుతున్నారు. పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్య గాలి నాణ్యతను పరిశీలించాల్సిన పీసీబీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదులు చేసినా ఫలితం లేదని, వాయు కాలుష్యం జన జీవనంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని పేర్కొన్నారు. అధికారులు స్పందించి కాలుష్యాన్ని విడుదల చేస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### దేశం కోసం మహా రుద్రయాగం

ఝరాసంగం, మే 7: దేశం సంరక్షంగా ఉండాలని, లోకకల్యాణం కోరుతూ బర్దీపూర్ దత్త క్షేత్రంలో చేపట్టిన మహా రుద్ర యాగం10వ రోజుకు చేరుకుంది. బుధవారం ఆలయంలో ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి, అవధూత గిరి మహారాజ్ ఆధ్వర్యంలో గోపూజ, గణపతి పూజ, జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం, మహారుద్ర యజ్ఞం, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు మాట్లాడుతూ.. రాక్షస పీడ నుంచి దేశం విముక్తి పొందాలని, దేశాన్ని రక్షిస్తున్న సైనికుల సంక్షేమాన్ని కోరుతూ చేపట్టిన మహా రుద్ర యాగం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. రాక్షస పీడ వదిలే వరకు యజ్ఞం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం వైదిక పాఠశాల విద్యార్థులు దేశ సైనికులకు మద్దతుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### బ్యాంకు అధికారులతో ఎంపీడీవో సమావేశం

జిన్నారం, మే 7: రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సంబంధించి సరైన పత్రాల ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో అరుణారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిన్నారం, బొల్లారం, వడ్డేపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. అభ్యర్థుల క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్ల ఆధారంగా అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని బ్యాంకు అధికారులతో చర్చించి నిర్ణయించారు. త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తామని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### 10శాతం రాయితీతో డీలక్స్ బస్సుల్లో ప్రయాణం

నారాయణఖేడ్, మే 7: ఆర్టీసీ కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పదిశాతం రాయితీతో డీలక్స్ బస్సుల్లో ప్రయాణం చేయాలని నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశయ్య సూచించారు. నారాయణఖేడ్ నుంచి సికింద్రాబాద్ జేబీఎస్‌కు ప్రస్తుతం డీలక్స్ బస్సుల్లో రూ.230 ఉండగా రాయితీతో రూ.210కి, నారాయణఖేడ్ నుంచి లింగంపల్లికి రూ.210 ఉండగా, రూ.190కి, నారాయణఖేడ్ నుంచి సంగారెడ్డికి రూ.160 ఉండగా రూ.140కి ప్రయాణించే వీలు కల్పిస్తున్నట్లు చెప్పారు. పదిశాతం రాయితీతో సంగారెడ్డి, జోగిపేటలకు నెలవారీ టికెట్లు సైతం జారీ చేస్తామని చెప్పారు.

### జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

వట్‌పల్లి, మే 7: జొన్నల కొనుగోలు కేంద్రాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్‌పర్సన్ లక్ష్మి, అత్మకమిటీ చైర్మన్ కచూర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ వినోద్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని దేవునూర్ రైతువేదికలో బుధవారం జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని..ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవో శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు రమేశ్‌జ్యోషి, సీఈవో శ్రీకాంత్, నాయకులు పత్రి విఠల్, పాషా, శ్రీశైలం పాల్గొన్నారు.

### అనుమానాస్పద స్థితిలో చేపలు మృతి

హత్నూర, మే 7: అనుమానాస్పద స్థితిలో చేపలు మృతిచెందిన ఘటన మండలంలోని దౌలాపూర్ చెరువులో బుధవారం చోటుచేసుకుంది. మత్స్యకారులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులోని చెరువులో చేపలు మృతిచెందాయని, దీంతో ఆర్థికంగా నష్టపోయినట్లు తెలిపారు. నీటిలో ఎవరైనా విషప్రయోగం చేశారా? లేక వేరే ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అని అనుమానం వారు వ్యక్తం చేశారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that through this Notice that our client Sri. K. Rohith Reddy S/o. K. Srinivas Reddy, Aged: 28 years, Occ:- Business, R/o. H.no. 5-4-18/1, Pasari Ward, Tandur Town, Mandal and Municipality, Vikarabad District, Telangana, he is the absolute owner and peaceful possessor the open plot bearing no. 265/Part, in survey no. 895/A3, admeasuring area 400 sq.yds or which is equivalent to 334.45sq.Mtrs, situated at Ward No.3, Seetarampuram colony of patancheru, under the greater Hyderabad municipal corporation of patancheru (GHMC) town and Mandal, Sangareddy District, Telangana, and bounded by North: Plot no.266, South: Plot no.264, East: plot no. 353, and 354, west: 60-00 wide Road, and reported that the Original link sale deed bearing No.32157/2018 dated 20.08.2018, Regd before the Sangareddy S.R.O. (1711) the same is misplaced/Lost while traveling on bike towards Sangareddy to Hyderabad on 20.03.2025, so on behalf of my client all the general public are hereby requested that if anyone found original of the said document, may contact/approach the under signed within 07 days from the date of publication of this notice and cautioned not to transact with the said property if anybody try to indulge themselves in to fanciful litigation is deem to be at their own risk and civil criminal cases will be initiate against them.

**Sd/- M/s MAHESH KOMPELLI, Advocate**
Office: Flat No. 205, 2nd Floor, Mehtab Arcade, Opp. Ganesh Temple, Tarnaka, Secunderabad-17,
**Mobile No. 9666624948.**
Date: 07-05-2025